A1TV NEWS


# ఆంధ్ర ప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 32 శుక్రవారం। 28। జూలై ।2023 పేజీలు 4. వేల :4 /

# పేద విద్యార్థుల కోసం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం

## -ఈ ఏడాది పథకం కింద 357 మంది విద్యార్థులకు రూ.45.53 కోట్లు జమ.




ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూలై 27:

గత ప్రభుత్వం కంటే మెరుగ్గా.. వివక్షకు తావులేకుండా పథకం అమలు చేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్‌లోని పేద వర్గాల పిల్లలు, ఇతర పిల్లలు విదేశాల్లోని అగ్రగామి యూనివర్సిటీల్లో చదవాలని, వారి భవిష్యత్తు బాగుండాలని జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం తీసుకురావడం జరిగిందని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద ఈ ఏడాదికి సంబంధించిన నిధులను జమ చేసే కార్యక్రమాన్ని గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతు.. **మిగతాది 3లో...**

## నిర్మలా సీతారామన్‌తో భేటీ విజయవంతంగా జరిగింది: పురందేశ్వరి

**ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రిని కలిసిన ఏపీ బీజేపీ చీఫ్**

**ఏపీ ప్రభుత్వం అప్పులు చేస్తోందని నిర్మలకు తెలిపిన పురందేశ్వరి**

**ఆ భారం ప్రజలపై మోపుతున్నారని వెల్లడి**

**నిర్మలకు వినతిపత్రం అందజేత**



ఏపీ బీజేపీ చీఫ్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి నేడు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. ఏపీకి సంబంధించిన పలు అంశాలపై ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం పురందేశ్వరి ట్విట్టర్ ద్వారా స్పందించారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశం ఫలప్రదంగా ముగిసిందని తెలిపారు. "ఏపీలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న నిధుల మళ్లింపును నిర్మల దృష్టికి తీసుకెళ్లాను. ప్రభుత్వం విచక్షణ రహితంగా అప్పులు చేసి, ఆ భారాన్ని రాష్ట్రంపై, ప్రజలపై మోపుతున్న వైనాన్ని ఆమెకు వివరించాను. నిర్మలా సీతారామన్ ను నేను కలిసిన ఉద్దేశం నెరవేరింది" అని పురందేశ్వరి పేర్కొన్నారు.


## వెంకట దాసును మెప్మా పిడి పోస్ట్‌కు రాకుండా అడ్డుకుంటుంది

# ఎవరు!.

**ప్రభుత్వ ఆదేశాలు బేకారత్. - ...అసిస్టెంట్ కమిషనర్ కు మెప్మా పిడి గా ప్రమోషన్ వచ్చినా.**

**...నెలరోజులు అసిస్టెంట్ కమిషనర్ గా ఎందుకున్నారు. - ...మెప్మ పిడి పోస్టుకు అడ్డుకుంటుంది ఎవరూ.**

**...అవమానాలు భరిస్తూ ఎందుకున్నారు.**



GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT

Memo No.2017416/UBS/2023 Dated:05.06.2023

Sub: MA&UD Department – MEPMA - Sri D. Venkata Das, presently working as Assistant Commissioner, Nandyala Municipality - Posted as Project Director, MEPMA, Nandyala District on working arrangements basis until the sanction of Project Director post to the newly created Nandyala District – Regarding.

Ref: From the Mission Director, MEPMA, Guntur, Lr. Rc. No. 696/2023/MEPMA-AP/E1, Dated 28.04.2023.

@@@

In the circumstances reported by the Mission Director, MEPMA, Guntur in the reference cited, Government after careful examination of the matter, hereby post Sri D. Venkata Das, Assistant Commissioner, Nandyala Municipality as Project Director, MEPMA, Nandyala District on working arrangements basis until the sanction of Project Director post to the newly created Nandyala District.


2. The Commissioner & Director of Municipal Administration, Mangalagiri and the Mission Director, MEPMA, Guntur are therefore requested to take necessary action in the matter accordingly.

Y. SRILAKSHMI
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Commissioner & Director of Municipal Administration, Mangalagiri
The Mission Director, MEPMA, A.P., Guntur.
The Individual through Mission Director, MEPMA, A.P., Guntur
Copy to:-
The District Collector, Nandyala District.
The OSD to Hon'ble M (MA)
The P.S. to Special Chief Secretary to Government, MA & UD Department.
The MA&UD (A) Department.
Sf/Sc.

//FORWARDED BY ORDER//

RESEARCH OFFICER



MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS (MEPMA)
Municipal Administration & Urban Development, Govt. of A.P.,
3rd & 4th Floors, Sri Lakshmi Narasimha Paradise, Beside: D-Mart, Tadepalli, Guntur Dist. – 522 501.

PROCEEDINGS OF THE MISSION DIRECTOR, MEPMA-AP, TADEPALLI, GUNTUR DIST.
Present:- Smt.V.Vijaya Lakshmi, Mission Director.

Rc.No.696/2023/MEPMA-AP/E1. Dt.08.06.2023

Sub:- Estt., - MEPMA-AP, Tadepalli, Guntur District – Sri D.Venkata Das presently working as Assistant Commissioner, Nandyala Municipality – Posted as Project Director, MEPMA, Nandyala District on working arrangements basis until the sanction of PD post to the newly created Nandyala District – Orders – Issued – Reg.

Read:- Govt. Memo.No.2017416/UBS/2023, dt.05.06.2023 of Municipal Administration & Urban Development Department, AP Secretariat, Velagapudi.

***

**ORDER:-**

In the reference read above, the Government have issued instructions posting Sri D.Venkata Das presently working as Assistant Commissioner, Nandyala Municipality as Project Director, MEPMA, Nandyala District on working arrangements basis until the sanction of Project Director post to the newly created Nandyala District.

In view of the above, Sri D.Venkata Das, Assistant Commissioner, Nandyala Municipality is hereby permitted to assume the charge of the post of Project Director, MEPMA, Nandyala District. The Pay & Allowances of the individual to be drawn as usual and intimate the date of joining to this office.

MISSION DIRECTOR

To
Sri D.Venkata Das
Assistant Commissioner,
Nandyala Municipality

Copy to the Commissioner & Director of Municipal Administration, Vaddeswaram, Mangalagiri, Guntur District for kind information.
Copy to the District Collector, Nandyala District.
Copy submitted to the Special Chief Secretary to Govt., Municipal Administration & Urban Development (MA&UD) Dept., Govt. of AP, AP Secretariat, Velagapudi for kind information.
Copy to the Project Director (I/C), MEPMA-DPMU, Nandyala District.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27:

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులకు సీనియారిటీ నీ గుర్తించి ప్రమోషన్స్ ఇవ్వడం సహజం.అధికారులకు ప్రమోషన్ రావడం గౌరవం పెరుగుతుంది.ఎన్నో ఏళ్లుగా సేవలు చేసే అధికారులకు ప్రమోషన్ వరంగా భావిస్తారు.నంద్యాల మున్సిపాలిటీ అంటేనే సంచనాలకు పేరు.మున్సిపాలిటీలో ఏమిజరిగినా రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల వైపు చూస్తారు.సంచనలాలు సృష్టించడం నంద్యాల ముందువరుసలో వుంటుంది.ఈ నేపథ్యంలోనే ఒక అధికారికి నెల క్రితం ప్రభుత్వం ప్రమోషన్ ఇస్తూ ఆదేశాలు జారీచేసింది.ప్రభుత్వ ఆదేశాలు అందుకున్న ఆ అధికారి సంతోషం నీటి బుగ్గలా పగిలిపోయింది.ఉన్నత పదవిలోకి వెళ్లకుండా కొందరు అడ్డుకోవడంతో పాత స్థానంలోనే వుంటూ పలు అవమానాలు భరిస్తూ వస్తున్నారు.వివరాల్లోకి వెళితే ప్రస్తుతం నంద్యాల మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్ గా వెంకటదాస్ పనిచేస్తున్నారు.గతంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ప్రజలు,నేతల మెప్పు పొందారు.ప్రభుత్వ బదిలీలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీలో ఆయన గ్రేడ్ కు సరిపోయే విధంగా అసిస్టెంట్ కమీషనర్ పోస్ట్ ను ప్రభుత్వం కల్పించింది.నంద్యాలలో ఆ పోస్టుకు న్యాయం చేస్తూ అంకిత భావంతో పని చేస్తూ వున్నారు.ప్రభుత్వం పదోన్నతుల లో భాగంగా వెంకట దాస్ కు నెల క్రితం మెప్మా పిడి గా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పిడి పోస్టులో వుంటారని అనుకుంటే కథ అడ్డం తిరిగింది.ఆ పోస్టుకు వెళ్లకుండా కొందరు అడ్డుకోవడంతో ప్రస్తుతం చేస్తున్న అసిస్టెంట్ కమీషనర్ గానే కొనసాగుతున్నారు.ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా ఎందుకు పిడి గా బాధ్యతలు చేపట్టకవున్నారో మిలియన్ డాలర్ ప్రశ్న గా మారింది.తనకు జరిగిన అన్యాయం ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని పోతున్నట్లు సమాచారం.న్యాయం జరగకపోతే లాంగ్ లీవ్ లో వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.గతంలో కార్యాలయానికి నడిచి వస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ముఖం పై సాంబారు పోసి,గొంతు నులిమి న సమయంలో ఆయనకు అధికారులు,సిబ్బంది భరోసా ఇవ్వలేకపోయారు.నేడు జగనన్న సురక్ష కార్యక్రమంలో పోస్టు కు గౌరవం ఇవ్వకుండా స్టేజి పైకి పిలవకుండా ముందు వరసలో కూర్చోవడం అవమానంగా భావించినట్లు తెలుస్తోంది.వచ్చిన పోస్టుకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారు...అంకిత భావంతో పనిచేస్తున్న అవమానాలు ఇవన్నీ తట్టుకొని ఎందుకు పని చేస్తున్నారో ఆయనకే తెలియాలి.ముందు,ముందు ఏమి జరుగుతుందో వేచి చూద్దాం.





## చంద్రబాబు నోరు పురుగులు పట్టడం ఖాయం: మంత్రి రోజా

జగనన్న దానకర్ణుడు అయితే చంద్రబాబు కుంభకర్ణుడని మంత్రి రోజా అన్నారు. ఆమె గురువారం పుత్తూరు మున్సిపాలిటీలోని గోవిందపాళ్యం, పిళ్ళారిపట్టు, దాసరిగుంట సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పుత్తూరును మున్సిపాలిటీగా మార్చి నాడు టీడీపీ ప్రజలపై పన్నుల భారం వేసిందన్నారు. జగన్ చిన్నవయసులోనే తండ్రికి మించిన తనయుడుగా ప్రజాదరణ పొందుతున్నారని కితాబునిచ్చారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను దగ్గర నుంచి చూసి అధికారంలోకి రాగానే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. నాడు చెప్పిన ప్రతి మాట నెరవేర్చారన్నారు. నాయకుడికి ఉండాల్సిన లక్షణం ఇదే అన్నారు.చంద్రబాబుది మాత్రం 420 విజన్ అని, ప్రజలకు ఉపయోగపడే విజన్ మాత్రం కాదన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, నేతన్న నేస్తం వంటి ప్రజలకి ఉపయోగపడే పథకాలను చంద్రబాబు తన పాలనలో ఎందుకు తీసుకు రాలేకపోయారని ప్రశ్నించారు. ఈ రోజు రాజధాని ప్రాంతంలో 50 వేల ఇళ్లకు శంకుస్థాపన చేస్తే, చంద్రబాబు దానిని చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. తాను సూటిగా అడుగుతున్నానని, రాజధాని భూములు ఏమైనా మీ నాయన ఖర్జుర నాయుడివా? లేక నువ్వు దాన కర్ణుడువా? సింగపూర్ వాళ్లకు ఎలా దోచిపెట్టావు? రైతుల నుండి రాజధానికి ఎలా లాక్కున్నావు? అని నిలదీశారు. చంద్రబాబు పాలనలో గంజాయి సాగు విచ్చలవిడిగా సాగిందని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు జగన్ పాలనలో గంజాయి పంట సాగు చేస్తున్నారనడం విడ్డూరమన్నారు. ముమ్మాటికి చంద్రబాబు నోరు పురుగులు పట్టడం ఖాయమని ధ్వజమెత్తారు. టీడీపీ పాలనలో నాటి మాజీ మంత్రి గంటా.. గంజాయి పంట ఎక్కువగా సాగు చేస్తున్నారని స్వయంగా తానే చెప్పాడని, పుత్తూరులో టీడీపీ నేతలు గంజాయి విక్రయం చేస్తూ పోలీసులకు రెండుసార్లు దొరికాన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ గంజాయి సాగును ఉక్కుపాదంతో అణచివేస్తున్నారన్నారు. గంజాయి మాఫియా వెన్నులో వణుకు పుట్టించారన్నారు. జగన్ 17 మెడికల్ కాలేజీ లు రాష్ట్రానికి తీసుకు వచ్చారన్నారు. పుత్తూరు – నగరి మధ్య ఫోర్ లైన్ జాతీయ రహదారి పనులు అభివృద్ధి చేస్తున్నామని, ఇందుకు కేంద్రమంత్రి నితీన్ గడ్కరీ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోజా భర్త ఆర్కే సెల్వామణి వచ్చారు.

# కేసి కెనాల్ ఛానల్ ఆక్రమణ

## చోద్యం చూస్తున్న అధికారులు!

- కేసి కెనాల్ పిడబ్ల్యు ఛానల్ ఆక్రమించిన సొసైటీ.
- కే సి కెనాల్ కు చెందిన 14 సెంట్లు ఆక్రమణ.
- కోట్లు విలువ చేసే స్థలం ఆక్రమించిన చోద్యం చూస్తున్న అధికారులు.
- అభివృద్ధి పేరుతో మున్సిపల్ అధికారుల మౌనం.
- సొసైటీకి అధికార పార్టీ అండదండలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 26:
ననంద్యాలపట్టణ శివారులో ఉన్న చిన్న చెరువు గంగమ్మ తూము నుంచి కెసి కెనాల్ పిడబ్ల్యూడ్ చానల్ ఎస్బిఐ కాలనీ మీదుగా పద్మావతి నగర్ నుంచి సలీంనగర్ సమీపంలో చామకాల్వలో సాగు, వర్షపునీరు కలుస్తుంది. సుమారు 20 ఏళ్ళ క్రితం పద్మావతినగర్ పొలాలు చానల్ ఆయకట్టు క్రింద ఉన్నాయి. నంద్యాల అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేయడంతో నంద్యాల నడిబొడ్డులో పద్మావతినగర్ లే అవుట్ ఆవిర్భవించింది. లే అవుట్ అనుమతుల సమయంలో డిటిసిపి కొన్ని షరతులను విధించింది. మున్సిపల్ ఉన్నతాధికారులు విధించిన షరతులు సొసైటీ కాలగర్భంలో కలిపేసింది. రాజ్ థియేటర్ సమీపం నుంచి చానల్ విస్తీర్ణాన్ని సొసైటీ తగ్గించడంతో చిన్న వర్షం పడితే పద్మావతినగర్ ప్రధాన రహదారిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. చానల్ ఆక్రమణను తొలగించాల్సిన అధికార, ప్రజా ప్రతినిధులు అందుకు భిన్నంగా అభివృద్ధి పేరుతో రూ. కోట్లు వెచ్చిస్తున్నారు.నంద్యాల చిన్న చెరువు గంగమ్మ తూము నుంచి పంట కాల్వలకు పిడబ్ల్యూటి చానల్ ఎస్బిఐ కాలనీ మీదుగా పద్మావతినగర్ నుంచి చామకాల్వలో కలుస్తుంది. రాజ్ థియేటర్ ఉద్దిబండ వద్ద కెసి కెనాల్ చానెల్ మూలసాగరం సర్వే నెంబర్ 745, 732 లలో ప్రవహిస్తుంది. 745 సర్వే నెంబర్ 30 సెంట్లు, 732లో 16 సెంట్లు ఉంది. ఉద్దిబండ నుంచి పద్మావతినగర్ సొసైటి ప్లాట్లను వేసింది. చానల్ ప్రవహించే ప్రాంతంలో ప్లాట్లను
కేటాయించవద్దని డిటిసిపి నిబంధన విధించింది. జిల్లా కలెక్టర్ అనుమతితో చానల్కు ఇరువైపు రాతి కటకం కట్టి పై భాగంలో స్లాబ్ వేయాలని నిబంధన పెట్టింది. భీమాస్ హొటల్ వెనుక భాగంలో సర్వే నెంబర్ 745లో చానల్ విస్తరణను పూర్తిగా తగ్గించింది. పైభాగంలో సర్వే నెంబర్ 732ను పద్మావతినగర్ ప్రధాన రహదారి మురుగు కాల్వలో కలిపింది. 25 లింకులు కలిగిన 16.5 అడుగుల కెసి కెనాల్ చానల్ సితార హొటల్ వెనుక భాగం వద్దకు వచ్చే సరికి ఐదు అడుగులుగా మారిపోయింది. సర్వే నెంబర్ 732లో 16 సెంట్లు ఉండగా సుమారు 14 సెంట్లను ఆక్రమించినట్లు తెలుస్తోంది. ఆ స్థలంలో సొసైటిలోని కొందరు పెద్దలు సొసైటి సర్వే నెంబర్లను వేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తాజాగా సొసైటీ పెద్ద ఒకరి నుంచి ఒక హొటల్ యజమాని రూ. కోటికి పైగా వెచ్చింది. కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సర్వే నెంబర్ కావడంతో అక్కడ తాత్కాలిక దుకాణాలు మాత్రమే సొసైటి పెద్దల్లో కొందరు ఆక్రమణదారులు నిర్మించుకున్నారు. డిటిసిపి విధించిన చట్ట నిబంధనలను ఉల్లంఘించిన సొసైటీ ఆయా ప్లాట్లను తమకు అనుకూలమైన వారికి కేటాయించినట్లు తెలుస్తోంది. ఆయా ప్లాట్లను కేటాయించవద్దని డిసిపి సూచించిన సొసైటి కేటాయించడం అటుంచితే మున్సిపల్ అనుమతితో కొన్ని ప్లాట్లలో భవనాలు వెలిశాయి. చానల్ ఆక్రమణకు గురి కావడంతో ఆ ప్రభావం పద్మావతినగర్ ప్రధాన రహదారిపై ప్రభావాన్ని చూపిస్తుంది. చినుకు పడితే ప్రధాన రహదారిపై మోకాలు ఎత్తు నీళ్ళు నిలబడతాయి. వర్షపు నీటి నిల్వపై ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ప్రజా ప్రతినిధులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. చానల్ ఆక్రమణకు గురైన విషయం బహిరంగమే అయినా సొసైటీకి అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉండటంతో ప్రజల నిరసన నుంచి బయట పడేందుకు మున్సిపాలిటి అభివృద్ధి పేరుతో రూ. 8 కోట్ల భారాన్ని వేయడం కొసమెరుపు.




# వినుకొండలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ..

- వైసీపీ ఎమ్మెల్యే కారుపై రాళ్ల దాడి.. -గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు..
- శాంతి యుతంగా పాదయాత్ర చేస్తున్న టిడిపి ఎమ్మెల్యే పై 200 మంది అనుచరులు రాళ్ళతో దాడి.
- సొడలు, కర్రలు రాళ్లతో టిడిపి కార్యకర్తలు పై దాడి.-వినుకొండ లో తీవ్ర ఉద్రిక్తత.
- వైసీపీ ఎమ్మెల్యే బొల్లా వర్సెస్ జివి.
- బస్ స్టాండ్ సెంటర్ లో భారీగా చేరుకున్న ఇరు పార్టీల నేతలు,వైసిపి, టిడిపి కార్యకర్తల పరస్పర రాళ్ళదాడి.
- గాలిలో 1 రౌండు కాల్పులు జరిపిన సి.ఐ, పలువురికి గాయాలు,ఇద్దర పరిస్థితి విషమం.



ఆంధ్ర ప్రగతి వినుకొండ జులై 27:
పల్నాడు జిల్లా వినుకొండలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ హింసకు దారి తీసింది. వివరాల్లోకి వెళ్తే అక్రమ మట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు ఉదయం ర్యాలీని నిర్వహించాయి. ఈ క్రమంలో ర్యాలీలో పాల్గొన్న పలువురు టీడీపీ శ్రేణులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. తమపై అక్రమ కేసులు పెట్టారంటూ మరోసారి టీడీపీ శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టాయి. అదే సమయంలో టీడీపీ శ్రేణులకు పోటీగా వైసీపీ శ్రేణులు అక్కడకు చేరుకున్నాయి.
ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒకరిపై మరొకరు కర్రలు, రాళ్లతో దాడి చేసుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కారుపై టీడీపీ శ్రేణులు రాళ్లు రువ్వాయి. ఇరు వర్గాల రాళ్ల దాడిలో 15 మంది గాయపడినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం వినుకొండలో ఇంటర్నెట్ ను బంద్ చేశారు. ఇరు వర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. అదనపు బలగాలను తరలించాలని ఉన్నతాధికారులను స్థానిక పోలీసులు కోరారు.

# తుఫాన్ ప్రభావంతో పాఠశాలలు నాలుగు రోజులు సెలవులు.

-సెలవు దినాలలో పాఠశాల నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు..

-జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 26:
తుఫాన్ ప్రభావంతో విద్యార్థినీ విద్యార్థుల భద్రత దృష్ట్యా 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు నాలుగు రోజులు పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సెలవులు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సమాచారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాటించాలనిసూచించారు.సెలవు దినాలలో ఎవరైనా పాఠశాలలో నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులు జరుగుతున్నాయి కాబట్టి సిమెంట్ తదితర వస్తువులను జాగ్రత్తగా బతికించుకోవాలని సూచించారు. ఈ నియమ నిబంధనలను ఎవరు అతిక్రమించిన శాఖపరమైన చర్యలు తప్పవు అన్నారు

# మూడు పెళ్లిళ్లు ప్రమాదమా? హత్యలు ప్రమాదమా?: సీపీఐ నారాయణ




ఆంధ్ర ప్రగతి విజయవాడ జూలై 26:
ముఖ్యమంత్రి జగన్ వద్ద పసలేకే పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని సీపీఐ నేత నారాయణ అన్నారు. బుధవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూడు పెళ్లిళ్లు చేసుకోవడం ప్రమాదమా? ఇంట్లో బాబాయిని చంపితే ప్రమాదమా? అని పరోక్షంగా వివేకా హత్యను ప్రస్తావించారు. బాబాయిని చంపడం నేరం కాదని చెబుతారా? అని నిలదీశారు. ఆయన విడాకులు తీసుకుని పెళ్లిళ్లు చేసుకుంటే జగన్‌కు ఎందుకని ప్రశ్నించారు. సీఎం జగన్ తన స్థాయిని మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆక్షేపించారు. రాజకీయ పరమైన అంశాలతో ఎవరినైనా విమర్శించొచ్చు కానీ, తరచూ వ్యక్తిగత దూషణలతో నిందలు వేయడం ఏంటని మండిపడ్డారు. రాజకీయంగా పస లేనందువల్లే జగన్ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు..

# శిరువెళ్ళ నుండి నర్సాపురం రోడ్డుకు మోక్షం లేదా?



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జూలై 27 :
పేరుగొప్ప వూరు దిబ్బ అన్న చందంగా శిరువెళ్ళ నుండి నర్సాపురం వరకు రొడ్డు అస్తవ్యస్తంగా తయారైందని ఈ రోడ్డు కు మోక్షం లేదా అని సిపిఐ (యంయల్ )ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ విమర్శించారు. అనంతరం శిరువెళ్ళ టూ రుద్రవరం రహదారి లో రవిరాజ్ మాట్లాడుతూ అభివృద్ధి పథంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గం వెలిగి పోతుంది అన్న నాయకులకు ఇలాంటి దృశ్యాలు కనిపించడం లేదని వారు సూటిగా ప్రశ్నించారు శిరువెళ్ళ నుండి నర్సాపురం రావాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు నియోజకవర్గం లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు యసి కాలనీలలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన వర్షపు నీరు ఇండ్లలోకి చేరి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు ఇకనైనా అధికారులకు నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రోడ్లను బాగుచేసి చూపాలని వారు డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్‌లను పంపిణీ చేసిన కౌన్సిలర్ తబ్రేజ్




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 27:
వర్షాకాలం సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్లను 4వ వార్డు కౌన్సిలర్ ఎస్. తబ్రేజ్ పంపిణీ చేశారు. స్థానిక కార్యాలయం వద్ద తబ్రేజ్ తో పాటు కో ఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, సచివాలయ శానిటరీ సూపర్వైజర్ హనుమంతు, మునిసిపల్ మేస్త్రి ప్రవీణ్, వైకాపా నాయకులు రామయ్య, రసూల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ఎండనగా వాననకల్లో కష్టపడుతుంటారని వర్షాకాలం రావడంతో తెల్లవారుజామున వర్షంలో వాళ్ళు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిస్తారని, అటువంటి వారికి రైన్ కోట్లు ఇవ్వడం వల్ల వారి ఆరోగ్యం బాగుంటుందని, వర్షంలో తడవకుండా వారు వారి విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే గతంలో కూడా చలికాలంలో వారికి వెచ్చని కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కో ఆప్షన్ సభ్యులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమని అభినందించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంకు నివాళులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27:
భారత మాజీ రాష్ట్రపతి, అణుశాస్త్రవేత్త, మిస్సైల్ మాన్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తేలకపల్లి చైతన్య, నంద్యాల మండల సబ్ బ్రాంచ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ సోహెల్, డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఏపీజే కలాం వర్ధంతి సందర్భంగా నడిగడ్డలోని స్థానిక మాస్టర్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఏ శిబిరంలో దాదాపు 100 మందికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి బిపి షుగర్ ఉచితంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ అన్నారు. అలాగే మామూలు పేపర్ బాయ్ స్థాయి నుండి మిస్సైల్ మెన్ గా, భారత అణు పితామహునిగా, భారత రాష్ట్రపతిగా, భారతరత్నగా మన దేశానికి సేవలందించిన మహనీయుడు అబుల్ కలాం అని కొనియాడారు.

# పేద విద్యార్థుల కోసం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం

మంచి కళాశాలల్లో సీట్లు వచ్చి కూడా అంతంత డబ్బులు కట్టి చదవాలనుకుంటే, ఆ స్థోమత లేని రాష్ట్ర విద్యార్థులు ఎవరూ ఇబ్బందులు పడకుండా.. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏటా స్కాలర్‌షిప్ రూపంలో వారికి సాయం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేశీ విద్య మన రాష్ట్ర విద్యార్థులకు ఓ వరంగా మారాలనే ఉద్దేశంతో విదేశీ విద్యా దీవెన పథకం ఎందరికో తోడ్పాడు అందిస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న దాదాపు 357 మంది విద్యార్థులకు, వారి ఫీజుల కింద రూ.45.53 కోట్లు వారి తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఇందులో గత ఏడాదికి చెందిన విద్యార్థులు 290 మంది ఉండగా, ఈ ఏడాది 76 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ విద్యార్థుల తల్లుల ఖాతాలకు బటన్ నొక్కి డీబీటీ ద్వారా నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

పూర్తి పారదర్శకంగా ఎంపిక..

ప్రపంచంలోని ప్రఖ్యాత గాంచిన టాప్-50 యూనివర్సిటీల్లో సీట్లు సాధించిన మన రాష్ట్ర విద్యార్థులను ఎంపిక చేస్తున్న సీఎం జగన్ పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి వివక్షలకు తావు లేకుండా, పారదర్శకంగా విద్యార్థులను శాచురేషన్ విధానంలో ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. పేద పిల్లలు మంచి కళాశాలల్లో సీట్లు సాధిస్తే.. వారు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని సీఎం జగన్ చెప్పారు. మంచి కళాశాలల్లో చదివితే ఉద్యోగాలు వస్తాయని, సీఈవోలు, మంచి నాయకులుగా ఎదిగే అవకాశం ఉంటుందని భావించి విదేశీ విద్యా దీవెన పథకం తీసుకొచ్చినట్లు సీఎం జగన్ వివరించారు. ఇవాళ ఎక్కడా లంచం, వివక్షకు తావులేకుండా.. ఏ ఒక్కరికైనా క్యూఎస్, టైమ్స్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో టాప్-50 విద్యా సంస్థల్లో ఎవరికి ర్యాంకు వచ్చినా దరఖాస్తు పెట్టుకోవచ్చని, అలా దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ అర్హత ఉంటే.. శాచురేషన్ విధానంలో ఎంపిక చేస్తామని ఆయన అన్నారు.

తల్లులకు పిల్లల చదువులు భారం కాకూడదు.

తల్లిదండ్రులు తమ పిల్లలను అప్పులు చదివిస్తున్నాం అని ఆందోళన చెందకూడదు. అదేవిధంగా పిల్లలు కూడా తమ తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారు, ఇబ్బందులు పడుతున్నారు అని బాధపడకూడదని ఈ విదేశీ విద్య దీవెన పథకం అమలు చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఈ పథకం కింద నాలుగు వాయిదాల్లో ఈ స్కాలర్ షిప్ ఇస్తున్నామని, ఇమిగ్రేషన్ అవ్వగానే తొలి విడద సాయం, ఆ తర్వాత సెమిస్టర్ ఫలితాలు విడుదల అయిన తర్వాత విడదల వారీగా స్కాలర్ షిప్ రూపంలో డబ్బులు జమ చేస్తున్నట్లు సీఎం వివరించారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు రూ.1.25 కోట్లు ఫీజుల రూపంలో చెల్లిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన పిల్లలకు కూడా కోటి రూపాయల వరకు సపోర్టు ఇస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. విమాన ఛార్జీలు, విసా ఛార్జీల దగ్గరి నుంచి ప్రతి అడుగులో కూడా వారి చేయి పట్టుకుని నడిపించే పరిస్థితి ఉందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నీరుగారిన పథకం..

గత ప్రభుత్వ హయాంలో విదేశీ విద్య పథకం నీరుగారిపోయింది. గతంలో కేవలం 10 లక్షలు ఒక్కో విద్యార్థికి ఇచ్చేవారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 15 లక్షల వరకు మాత్రమే ఇచ్చే వారు. గతంలో విద్యార్థుల ఎంపికలో కూడా రికమండేషన్లు ఉండేవి, నచ్చిన వారిని ఎంపిక చేసే వారు. ఇక 2016 నుంచి ఈ పథకం కింద బకాయిలు పేరుకుపోయాయి. దాదాపు రూ.318కోట్లు బకాయిలు పేరుకుపోయిన పరిస్థితి ఉంది. ఈ పథకాన్ని పూర్తిగా టీడీపీ నీరుగార్చింది. ఇవాళ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హతే ప్రామాణికంగా విద్యార్థుల ఎంపిక ఉందని సీఎం జగన్ పేర్కొన్నారు. శాచురేషన్ పద్ధతిలో వివక్షలకు తావు లేకుండా, పార్టీలు, వర్గాలకు తావు లేకుండా.. అత్యంతం పారదర్శంగా అందరికీ న్యాయం చేయగలిగామని గర్వంగా చెబుతున్నామన్నారు. ఇది విప్లవాత్మక మార్పుకు నాంది పలికినట్టేనన్నారు. దాదాపు 21 ఫ్యాకల్టీస్‌లో 350 కళాశాల్లో ఎవరికి సీటు వచ్చినా సపోర్టు చేస్తున్న రాష్ట్రం మన రాష్ట్రం మాత్రమే అని సీఎం జగన్ పేర్కొన్నారు. టాప్ యూనివర్సిటీల్లో పేదవారు కూడా చదివే పరిస్థితులను తమ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ సందర్భంగా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద ఎంపికైన పలువురు విద్యార్థులతో సీఎం జగన్ మాట్లాడారు. అనంతరం డీబీటీ ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశారు. చివరిగా విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, ఉన్నత చదువులు చదివి, మంచిగా స్థిరపడాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమశాఖ) పీడిక రాజన్నదొర, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ స్పెషల్ సీఎస్ జి అనంతరాము, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బి జయలక్ష్మి, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె శ్యామలరావు, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏ ఎండి ఇంతియాజ్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ కె విజయ, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ జె వెంకటమురళీ, ఉన్నతవిద్యామండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పద్మావతి నగర్ భూవివాదాలపై సిబిసిఐడితో విచారణ జరిపించాలి.

**-సొసైటి అక్రమాలపై ప్రజా సంఘాలు గరం గరం. -సొసైటీ అక్రమాలపై నోరు విప్పని ప్రధాన పార్టీలు.**

**-అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు అడ్డుకోకపోవడం దారుణం. -భూ వివాదాల వెనుక అధికార పార్టీ హస్తం.**

**- జిల్లా కలెక్టర్ విచారణ చేయాలని వినతి.**








ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27:

నంద్యాల శ్రీనివాస హౌసింగ్ సొసైటి అక్రమాలపై విచారణ జరపాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లా కలెక్టర్ విచారణ జరిపితే అక్రమాలు బయటకు వస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ లు అన్నారు. సొసైటిలో అవకతవకలపై ప్రధాన పార్టీలు నోరు విప్పకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సుమారు 22 ఏళ్ళ క్రితం ఏర్పడిన పద్మావతినగర్ సొసైటిలో చాలా మంది సభ్యులు అభివృద్ధి లేక ఇళ్ళ నిర్మాణం చేపట్టలేదన్నారు. ఆ ప్రాంతంలో ధరలు పెరగడంతో సొసైటి పెద్దలతో పాటు కొందరు ప్రజా ప్రతినిధులు ఖాళీ స్థలాలపై కన్ను కుట్టిందన్నారు. కమిటి సభ్యులను తారుమారు చేసి ఎక్కువ ధరకు స్థలాలను అమ్ముకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు సొసైటీకి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. కెసి కెనాల్ చానల్ పై తాత్కాలిక భవనాలు నిర్మించడం దారుణమన్నారు. త్వరలోనే సొసైటి అక్రమాలపై పోరాటానికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.

భూ వివాదాలపై సిబిసిఐడి విచారణ చేపట్టాలి :

పద్మావతినగర్ సొసైటీలో జరుగుతున్న భూ వివాదాలను సిబిసిఐడిలతో విచారణ చేపట్టాలని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. సొసైటి పెద్దలు బినామి పేర్లతో రూ. కోట్ల విలువైన స్థలాలను తమ ఖాతాలో వేసుకున్నారని ఆరోపించారు. పత్రికల్లో కథనాలు వస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. కెసి కెనాల్ చానల్ భూమిని అక్రమిస్తే చర్యలు లేకపోవడం అటుంచితే నిర్మాణాలను మున్సిపల్ అధికారులు అడ్డుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ స్థలాలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కెసి కెనాల్, చామకాల్వ, ప్రధాన కాల్వలు ఆక్రమణకు గురయితే ఆ ప్రభావం పరిసర ప్రాంతాలపై ఉంటుందన్నారు. సిబిసిఐడి విచారణ జరిపితే ఈ అక్రమాల తెర వెనుక వివరాలు బహిర్గతం అవుతాయన్నారు. అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు.

భూ వివాదాల వెనుక అధికార పార్టీ హస్తం :

పద్మావతినగర్ సొసైటి భూ వివాదాల వెనుక అధికార పార్టీలోని కొందరు పెద్దల హస్తం ఉన్నట్లు ప్రముఖ న్యాయవాది బాలస్వామి ఆరోపించారు. పద్మావతినగర్ వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. సొసైటిలోని కొందరు పెద్దల ధనదాహానికి సభ్యులు కంటి మీద కనుకులేకుండా స్థలాలను కాపాడుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. సొసైటిలోని కొందరు డైరెక్టర్లకు పద్మావతినగర్ ప్రధాన రహదారిలో ప్లాట్లు ఎలా వచ్చాయో సొసైటి కమిటి వెల్లడించాలని డిమాండ్ చేశారు. రూ. కోట్ల విలువైన స్థలాలను చట్టంలోని లొసుగులను ఆయుధాలుగా మలుచుకొని తమకు అనుకూలంగా సొసైటిలోని కొందరు మార్చుకుంటున్నారని ఆరోపించారు. ప్రధానంగా ఆర్యవైశ్యుల స్థలాలను రద్దు చేసి ఇతరులకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. త్వరలోనే పూర్తి వివరాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.







# తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27:

నంద్యాల పట్టణంలోని స్థానిక టేక్కె ప్రాంతంలో తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిలో మునిసిపల్ అధికారులు త్రాగునీటి పైపులైను మరమ్మత్తుల కోసం గుంతను తవ్వి ఆరు నెలలు గడుస్తున్న ఇంతవరకు పూడ్చలేదు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ రహదారిలో ప్రయాణించే వాహనదారులు క్రింద జారిపడి గాయాల పాలవుతున్నారు ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోవడం చాలా దారుణం అని చెప్పారు.

ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు మజీద్ ఖాన్ మాట్లాడుతూ ఈ రోడ్డుపై ఏదో ఒక ప్రమాదం జరిగింతవరకు ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించరా అని ధ్వజమెత్తారు పేరుకే నంద్యాల జిల్లా అయింది కాని పల్లెటూరి రోడ్ల కంటే ఘోరంగా నంద్యాల పట్టణం రోడ్లు తయారయ్యాయి అభివృద్ధి పేరుతో కోట్లు ఖర్చుపెట్టే ప్రజాప్రతినిధులు ఇంత చిన్న సమస్య పరిష్కరించలేరా మండిపడ్డారు ఇప్పుడు వర్షాకాలం కావడంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు క్రింద జారిపడి మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున ఆర్ అండ్ బి మరియు మునిసిపల్ అధికారులు నంద్యాల ఎంపీ ఎమ్మెల్యే , మున్సిపల్ ఛైర్మన్ వెంటనే స్పందించి ఏదో ఒక ప్రమాదం జరిగి మీరు వారి దగ్గరికి వెళ్లి పరామర్శించ కంటే ముందే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య స్థలం సందర్శించిన వారిలో నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కరీముల్లా కార్యవర్గ సభ్యులు హుస్సేన్ సా , కార్యకర్తలు కరీం ఖాన్ , షఫీ , ఖలీల్ పాల్గొన్నారు.

# జగనన్న విదేశీ విద్యా దీవెన నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్**


ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 27:

జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం సంబంధించి 2022-23 సంవత్సరానికి సంబంధించి 5 మంది విద్యార్థులకు 64,24,012 రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.

గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 357 మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో 45.53 కోట్ల రూపాయలను కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమ చేసే బృహత్తర వర్చువల్ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మార్క్ ఫెడ్ ఛైర్మన్ పిపి నాగిరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్,బీసీ సంక్షేమ అధికారి లక్ష్మీదేవి, విద్యార్థులు, విద్యార్థుల తలిదండ్రులు తదితరులు వీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పేదరికం కారణంగా ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలో 2022-23 సంవత్సరానికి సంబంధించి 5 మంది విద్యార్థులకు 64,24,012 రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ కోర్సులకు సంబంధించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ఎంతో మేలు చేకూరుస్తోందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఉన్నత పదవులను అలంకరించాలని కలెక్టర్ వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, మార్క్ ఫెడ్ ఛైర్మన్, తదితరుల చేతుల మీదుగా విద్యార్థులు, విద్యార్థుల తల్లులకు చెక్కును అందజేశారు




# అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27: గురువారం నంద్యాల పట్టణంలోని 40 వ వార్డు బైరమల్ స్ట్రీట్ 41వ వార్డు నీలి వీధి మరియు 42 వ వార్డు తెలుగు పేట సచివాలయాలు అన్ని కలిసి అమ్మవారి శాల దగ్గర గల అంబా భవాని కళ్యాణ మండపం లో అసిస్టెంట్ కమిషనర్ శ్రీ వెంకట దాసు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 40 వ వార్డు కౌన్సిలర్ మరియు నంద్యాల మున్సిపల్ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ 41 వ వార్డు కౌన్సిలర్ శ్రీ పున్న రాజేశ్వరి వార్డు ఇన్చార్జ్ పున్న శేషయ్య 42 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి శిరీష నంద్యాల మున్సిపల్ కమిషనర్ శ్రీ రవిచంద్ర రెడ్డి ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీ శశికళ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ వెంకట దాసు రెవెన్యూ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి మరియు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మరియు ముఖ్య అతిథులు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. సురక్ష కార్యక్రమంలో ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది . మొత్తం 2617 సర్టిఫికెట్లు అప్లై చేయడమైనది మరియు 1088 సర్టిఫికెట్లు ప్రజలకు పంపిణీ చేయడం అయినది.

కార్యక్రమం నందు వార్డు సచివాలయ సిబ్బంది వాలంటరీలు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



